నంది తిమ్మన

# పారిజాతాపహరణము

లఘుటీక

డా॥ అద్దంకి శ్రీనివాస్

ఎమెస్కో

## విషయ సూచిక


**ప్రథమాశ్వాసం** **29–84**

1. కృతిపతి వంశావళి ........................................ 32
2. కృష్ణదేవరాయ వర్ణనము ................................ 36
3. కథాప్రారంభము ............................................ 44
4. శ్రీకృష్ణుని వద్దకు నారదుఁడు వచ్చుట ........................ 47
5. నారదుఁడు శ్రీకృష్ణుని నుతించుట ............................ 50
6. నారదుఁడు పారిజాత ప్రభావంబు రుక్మిణీదేవికి చెప్పుట ........... 53
7. సత్యభామ చింతనొందుట ................................. 61
8. సత్యభామ వద్దకు శ్రీకృష్ణుఁడు వచ్చుట ....................... 69
9. శ్రీకృష్ణుఁడు సత్యభామను అనునయించుట ..................... 74
10. సత్యభామ శ్రీకృష్ణుని దూఱుట ............................. 77

**ద్వితీయాశ్వాసం** **84–136**

11. శ్రీకృష్ణుని మాధ్యాహ్నిక స్నానము .......................... 86
12. సత్యభామ వద్దకు నారదుఁడు వచ్చుట ........................ 90
13. సాయంకాల వర్ణనము ...................................... 95
14. నక్షత్ర వర్ణన .............................................. 98
15. చంద్రికా విహారములు .................................... 107
16. శుక్రోదయము ............................................ 111
17. శ్రీకృష్ణుని మేల్కొలుపుట ................................... 111
18. శ్రీకృష్ణుని ప్రయాణ సన్నాహము ............................ 118

**తృతీయాశ్వాసం** **137-169**

19. స్వర్గమున శ్రీకృష్ణుని ఇంద్రాదులు సేవించుట ..................... 138
20. శ్రీకృష్ణుఁడదితినిఁ జూచుట ..................... 145
21. అదితి హరి యవతారములను వర్ణించుట ..................... 146
22. గణ సమక దండకము ..................... 151
23. వైజయంతవర్ణనము ..................... 157

**చతుర్థాశ్వాసం** **170-209**

24. పారిజాతము ..................... 170
25. పుష్పాపచయము ..................... 175
26. మధ్యాహ్నము ..................... 178
27. జలక్రీడ ..................... 180
28. సూర్యాస్తమయాది వర్ణన ..................... 187
29. చంద్రోదయము ..................... 189
30. సూర్యోదయము ..................... 190
31. పారిజాతాపహరణము ..................... 191
32. యుద్ధోద్యోగము ..................... 196

**పంచమాశ్వాసం** **210-260**

33. యుద్ధం ..................... 211
34. పారిజాతముతో శ్రీకృష్ణుని నిజనగర ప్రవేశము ..................... 230
35. పారిజాత ప్రతిష్ఠ ..................... 233
36. నారదాగమనము ..................... 234
37. పుణ్యక వ్రతము ..................... 235
38. వ్రతదానములు ..................... 243
39. నారదుఁడు కృష్ణునిచేఁ బనులు గొనుట ..................... 248
40. నారదుఁడు కృష్ణుని స్తుతించుట ..................... 250

# పారిజాతాపహరణం

## ప్రథమాశ్వాసం

**ఉ. శ్రీమదికిం బ్రియం బెసఁగఁ జేర్చిన యుయ్యెల లీల వైజయం**
**తీ మిళి తాచ్ఛ కౌస్తుభము నిద్దపుఁ గాంతిఁ దనర్చి యాత్మ వ**
**క్షోమణి వేదిఁ బొల్పెసఁగఁ జూడ్కుల పండువు సేయు వేంకట**
**స్వామి కృతార్థుఁ జేయు నరస క్షితినాథుని కృష్ణరాయనిన్. 1**

శ్రీ = లక్ష్మీదేవి, అచ్ఛ = స్వచ్ఛమైన, క్షితినాథుడు = రాజు, వైజయంతి = శ్రీనివాసుని దండ, కౌస్తుభం = విష్ణుదేవుడు వక్షఃస్థలంపై ధరించే మణి.

ఇది కావ్య అవతారికలో మొదటి పద్యం. శ్రీ అనే అక్షరంతో మొదలు పెట్టడం సంప్రదాయం. కవి వేంకటేశ్వర స్వామిని స్తుతిస్తున్నాడు. వేంకటేశ్వరుడి మెడలో కౌస్తుభం అనే మణి, వైజయంతి అనే మాల (దండ) ఉంటాయి. లక్ష్మీదేవి కూడా శ్రీమహావిష్ణువు గుండెలపైనే ఉంటుంది. విష్ణుమూర్తి వక్షఃస్థలం విశాలమైన మణివేదికలా ఉంది. వనమాలకు మధ్యలో కౌస్తుభం ఉంటుంది. కాబట్టి కౌస్తుభం మధ్యలో ఉయ్యాల పీటలాగా, దండ రెండువైపులా ఉండే ఉయ్యాల తాడులాగా ఉన్నాయి. ఆ ఉయ్యాలపై మధ్యలో లక్ష్మీదేవి ఊయలూగుతున్నట్లుగా ఉంది. ఇలా లక్ష్మీదేవికి నిలయమైన ఆ వేంకటేశ్వరుడు శ్రీకృష్ణదేవరాయలను ధన్యుణ్ణి చేయాలని కవి ఆశీస్సులందిస్తున్నాడు.

అలంకారాలు : వస్తూత్ప్రేక్ష, రూపకం, ముద్ర.

**మ. పొలఁతు ల్గొఁగిటఁ గ్రుచ్చి యెత్తి తలఁబ్రా ల్పోయించు నవ్వేళ నౌఁ**
**దల గంగం దననీడఁ దాన కని మౌగ్ధ్యం బొప్ప వేఱొక్క తొ**
**య్యలి యంచు న్మదినెంచు పార్వతియసూయావాప్తికి న్నవ్వు క్రొ**
**న్నెలపూఁ దాలుపు కృష్ణరాయనికి సంధించు న్మహైశ్వర్యముల్. 2**

పొలఁతులు = స్త్రీలు, ఔఁదల = తల, మౌగ్ధ్యం = అజ్ఞానం, క్రొన్నెల పూఁదాలుపు = కొత్త చంద్రుణ్ణి ధరించినవాడు = శివుడు.

ఇది శివస్తుతి. పార్వతీపరమేశ్వరుల వివాహం. పార్వతీదేవి శివుడిపై తలంబ్రాలు పోయడానికి సిగ్గుపడుతుంది. పక్కనే ఉన్న ఆడవాళ్లు ఆమెను ఎత్తుకొని శివుడి తలపై తలంబ్రాలు పోయించారు. అలా పోస్తున్నప్పుడు శివుడి తలపై ఉన్న గంగలో తన ప్రతిబింబం చూసింది పార్వతి. అది చూసి శివుడు ఇంతకుముందే ఇంకొక స్త్రీని పెళ్లి చేసుకొన్నాడని అసూయ పడింది. అది చూసి శివుడు ఆమె తెలివితక్కువతనానికి నవ్వుకున్నాడు. అటువంటి శివుడు శ్రీకృష్ణదేవరాయలకు గొప్ప గొప్ప సంపదల్ని సమకూర్చాలని కవి భావన.

అలంకారం : భ్రాంతిమదలంకారం.

**మ. తన దంతాగ్రముచేతఁ దీక్ష్ణమతి, యుద్య త్కుంభయుగ్మంబుచే**
**త నితాం తోన్నతి, దాన విస్ఫురణ నుత్సాహంబు, శుండా ముఖం**
**బున దీర్ఘాయువు నిచ్చుఁ గావుత గుణాంభోరాశికిం గృష్ణరా**
**యనికి న్వారణరాజ వక్త్రుఁడు కృపాయత్తైక చిత్తాబ్జుఁడై. 3**

వారణరాజవక్త్రుఁడు = వినాయకుడు, దానము = మదం, శుండాముఖంబు = తొండపు చివర, అంభోరాశి = సముద్రం.

ఇది గణేశస్తుతి. వినాయకుడు ఏకదంతుడు. ఆ ఏకదంతమువంటి నిశితమైన (పదునైన) బుద్ధినీ; పెద్దదీ, విశాలమైనదీ అయిన కుంభస్థలం (ఏనుగుతల) ద్వారా గొప్ప స్థితినీ, మదం ద్వారా పరిపాలన శక్తినీ, పొడవైన తొండం ద్వారా దీర్ఘ ఆయువునీ – సుగుణాల సముద్రుడైన రాయలకు దయతో ప్రసాదిస్తాడని కవి దీవెన.

అలంకారం : పరికరాలంకారం.

**చ. సరసపు టల్కఁ దీర్చుతతి శార్ఙ్గ సుదర్శన నంద కాబ్జ సం**
**భరణ గుణాప్తి నెన్నడుముపైఁ గటిపై జడపై గళంబుపై**
**హరి నలుగేలుఁ బైకొన సుఖాంబుధి నిచ్చలు నోలలాడు నిం**
**దిర కృపఁ జూచుఁగాత నరదేవశిఖామణిఁ గృష్ణరాయనిన్. 4**

అబ్జము = శంఖం, అంబుధి = సముద్రం, శిఖామణి = శ్రేష్ఠుడు.

శ్రీమహావిష్ణువు శార్ఙ్గం (ధనువు), సుదర్శనం (చక్రం), నందకం (ఖడ్గం), అబ్జం (శంఖం దీని పేరు పాంచజన్యం) అనే ఆయుధాలను నాలుగు చేతులలో ధరిస్తాడు (ఈ నాలుగింటికీ కౌమోదకి అనే గదను చేరిస్తే పంచాయుధాలు అవుతాయి). ఆ నాలుగు